# తౌహీదుపై స్థిరంగా ఉండే పాపాత్ములు శాశ్వతంగా నరకంలో ఉండరు

عَنْ أَبِي سَعِيدٍ الْخُدْرِيِّ ﷺ عَنْ النَّبِيِّ ﷺ قَالَ: **(يَدْخُلُ أَهْلُ الْجَنَّةِ الْجَنَّةَ وَأَهْلُ النَّارِ النَّارَ ثُمَّ يَقُولُ اللهُ تَعَالَى أَخرِجُوا مِنْ النَّارِ مَنْ كَانَ فِي قَلْبِهِ مِثْقَالُ حَبَّةٍ مِنْ خَرْدَلٍ مِنْ إِيمَانٍ فَيُخْرَجُونَ مِنْهَا قَدْ اسْوَدُّوا فَيُلْقَوْنَ فِي نَهَرِ الْحَيَا أَوْ الْحَيَاةِ فَيَنْبُتُونَ كَمَا تَنْبُتُ الْحِبَّةُ فِي جَانِبِ السَّيْلِ أَلَمْ تَرَ أَنَّهَا تَخْرُجُ صَفْرَاءَ مُلْتَوِيَةً).**

27- ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారని, అబూ సఈద్ ఖుద్రీ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః **"పరలోకంలో కర్మల విచారణ ముగిసిన తర్వాత స్వర్గవాసులు స్వర్గంలో, నరకవాసులు నరకంలో ప్రవేశిస్తారు. ఆ తర్వాత హృదయంలో ఆవగింజంత విశ్వాసమున్న వారిని నరకం నుండి బయటకు తీయండి అని అల్లాహ్ ఆజ్ఞాపిస్తాడు. ఈ ఆజ్ఞతో చాలా మంది బయటపడతారు. వారిలో కొందరు (బాగా కాలిపోయి బొగ్గులా) నల్లగా మారిపోతారు. అలాంటి వారిని వర్షనది లేక జీవనదిలో పడవేస్తారు. దాంతో వారు యేటి ఒడ్డున ధాన్యపు విత్తనం**

**మొలకెత్తినట్లు మొలకెత్తుతారు. ఆ మొక్క పసిమి వన్నెతో ఎంత అందంగా ముస్తాబయి మొలకెత్తుతుందో మీరు చూడలేదా?"**. (బుఖారి 22, ముస్లిం 184).

***ఈ హదీసులో:***

విశ్వాస పరంగా ప్రజలు వేరువేరు స్థానాల్లో ఉంటారు. తౌహీద్ పై స్థిరంగా ఉన్నవారు నరకంలో శాశ్వతంగా ఉండరు. విశ్వాసి తన పాపాల కారణంగా నరకంలో ప్రవేశించవచ్చు. కర్మలు విశ్వాసంలో లెక్కించ-బడతాయి. విశ్వాసం పెరుగుతూ తరుగుతూ ఉంటుంది. సత్కార్యం ఎంత చిన్నదైనా మానవుడు దానిని విలువలేనిదిగా భావించరాదు. ప్రళయదినాన కర్మలు తూకం చేయబడుతాయి. ప్రజలకు అవగాహమున్న విషయాల ద్వారా ఉదాహరణ ఇవ్వాలి. నరకాగ్ని శిక్ష చాలా కఠినమైనది. -అల్లాహ్ మనందరిని దాని నుండి కాపాడుగాక! ఆమీన్- ప్రజలకు పరిచయం ఉన్నవాటి ద్వారా ఉదాహరణలు ఇవ్వాలని తెలిసింది. ఇందులో అల్లాహ్ యొక్క విశాల కారుణ్యం కనబడుతుంది. ఆయన తన దాసుల్లో కొందర్ని, వారి వద్ద సత్కార్యాలు తక్కువ ఉన్నప్పటికీ (తౌహీద్ పై స్థిరంగా ఉన్నందు వల్ల) నరకం నుండి బయటకు తీస్తాడు.

عَنْ أَنَسٍ ﷺ عَنْ النَّبِيِّ ﷺ قَالَ: **(يَخْرُجُ مِنَ النَّارِ مَنْ قَالَ لَا إِلَهَ إِلَّا اللهُ وَفِي قَلْبِهِ وَزْنُ شَعِيرَةٍ مِنْ خَيْرٍ وَيَخْرُجُ مِنَ النَّارِ مَنْ قَالَ لَا إِلَهَ إِلَّا اللهُ وَفِي قَلْبِهِ وَزْنُ بُرَّةٍ مِنْ خَيْرٍ وَيَخْرُجُ مِنَ النَّارِ مَنْ قَالَ لَا إِلَهَ إِلَّا اللهُ وَفِي قَلْبِهِ وَزْنُ ذَرَّةٍ مِنْ خَيْرٍ).**

28- అనస్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వస్లలం ప్రవచించారు: **"లాఇలాహ ఇల్లల్లాహ్ పఠించిన వ్యక్తి హృదయంలో జొన్న గింజంత విశ్వాసమున్నా నరకం నుండి వెలికి వస్తాడు. ఏ వ్యక్తి**

**లాఇలాహ ఇల్లల్లాహ్ చదివాడో అతని హృదయంలో గోదుమ గింజంత విశ్వాసమున్నా నరకం నుండి వెలికి వస్తాడు. అలాగే ఎవరు లాఇలాహ ఇల్లల్లాహ్ చదివాడో అతని మనుస్సులో రవ్వంత విశ్వాసమున్నా అతనూ నరకం నుండి వెలికి వస్తాడు".** (బుఖారి 44, ముస్లిం 193).

*ఈ హదీసులో:*

తౌహీద్ పై స్థిరంగ ఉన్న పాపాత్ములు నరకం నుండి వెలికి వస్తారు. ఘోరపాపాలు (కబీరా గునాహ్) చేయువాడు నరకశిక్షకు గురవుతాడు. అయితే "ముర్జియా" వర్గంవారి విశ్వాసం దీనికి భిన్నంగా ఉంది. వారి విశ్వాసం ఈ హదీసుకు విరుద్ధం. అలాగే ఘోరపాపానికి గురైన (తౌహీద్ గల) వ్యక్తి నరకం నుండి వెలికి వస్తాడు. అయితే "ఖవారిజ్" వర్గంవారి విశ్వాసం దీనికి భిన్నంగా ఉంది. వారి విశ్వాసం ఈ హదీసుకు విరుద్ధం. (పై రెండు వర్గాలవారు సన్మార్గం నుండి వైదొలిగినవారు). ఈమాన్ అన్నది నోటిపలుకు, (ఆచరణ) మరియు హృదయవిశ్వాసానికి మారుపేరు. ఎలా అంటే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 'లాఇలాహ ఇల్లల్లాహ్' అని పఠించడం మరియు దాని విశ్వాసం జొన్న గింజంతైనా హృదయంలో ఉండడం, ఈ రెండిటిని కలిపి చెప్పారు. ఏదైనా విషయం సులభంగా అర్థం అవడానికి ఉదాహరణలు ఇవ్వవచ్చు అని తెలిసింది. అల్లాహ్ యొక్క విశాల కారుణ్యం తెలిసింది. ఆయన తన దాసుని సత్కార్యాలను వ్యర్థపరచడు. విశ్వాసం తరుగుతుంది, పెరుగుతుంది అని కూడా తెలిసింది.